# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 18-10-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

**1.** **యువత సాంకేతికతను అందిపుచ్చుకోవాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు.**

**2.** **వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ దిగుబడులను పెంచేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు ఆదేశించారు.**

**3.** **ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.**

**4.** **పరిసరాల పరిశుభ్రత ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన సాధ్యపడుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.**

**5.** **ప్రధానమంత్రి నరేంద్రమోదీ "మన్ కీ బాత్" కార్యక్రమం ఈనెల 26వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది.**

=========================

యువత సాంకేతికతను అందిపుచ్చుకోవాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి సమీపంలోని వడ్డేశ్వరంలో కేఎల్ వర్సిటీలో మూడు ఉపగ్రహాల ప్రయోగం ఈ రోజు నిర్వహించారు. మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ పోటీల్లో కాన్‌శాట్ ఉపగ్రహం ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపిక అయింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...

వాయిస్.. 30 సెకన్స్

---------------------------

వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ దిగుబడులను పెంచేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు ఆదేశించారు. వ్యవసాయం లాభసాటిగా ఉండేలా నూతన వ్యవసాయ సాంకేతిక విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని వ్యవసాయ శాఖ అధికారుల సంఘం నాయకులు నిన్న

కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అన్ని అర్హతలు ఉన్న 20 మంది ఉప సంచాలకులకు, సంయుక్త సంచాలకులుగా పదోన్నతులు కల్పించినట్లు చెప్పారు.

---------------------------

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ  తెలిపారు. అనంతపురం జిల్లా కూడేరు మండలంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ ఆంధ్ర కార్యక్రమం ఈరోజు నిర్వహించారు.  ఇందులో భాగంగా సైకిల్ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత బ్యాగులను ఉపయోగించాలని సూచించారు. స్వచ్ఛ భారత్ సాధనకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ  పేర్కొంటూ.

వాయిస్..30సెకన్స్

---------------------------

పరిసరాల పరిశుభ్రత ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన సాధ్యపడుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి  గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బాపట్ల జిల్లా ,అద్దంకి నియోజకవర్గంలోని కొరిశ మండలం మేదరమెట్ల గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటడంతో పాటుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అద్దంకి నియోజకవర్గంలోని పలు గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు.

---------------------------

కర్నూలు సభతో రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చినట్లు జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణరెడ్డి  తెలిపారు. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికవాడల అభివృద్ధికి నిధులు ఇచ్చారని వెల్లడించారు. బనకచర్ల ద్వారా గోదావరి జలాలు వస్తే రాయలసీమ ఉద్యానవన పంటల హబ్ గా మారుతోందని శాసనసభ్యులు చెబుతూ..

వాయిస్ 31 సెకన్స్

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 127వ సంచిక ఈనెల 26వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది."మన్ కీ బాత్" కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు ఈనెల 24వ తేదీ సాయంకాలం వరకు పంపవచ్చు.

---------------------------

జిఎస్టి తగ్గింపు సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతోందని తిరుపతి జిల్లా వాసులు చెబుతున్నారు. మెడికల్ డివైసెస్, కొన్ని పరికరాలపై గతంలో 12 నుంచి 18 శాతం ఉన్న జీఎస్టీని జీరో శాతం చేయడం, అలాగే మందుల ధరలపై 18 శాతం నుంచి 5శాతానికి తగ్గించడంపై తిరుపతి జిల్లా వాసులు, మందుల షాపుల యజమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.  ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

వాయిస్.. 30 సెకన్స్

---------------------------

బిసి సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల విద్యార్థులకు ప్రతి వారమూ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత ఆదేశించారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుంచి అధికారులతో దృశ్య శ్రవణ మాధ్యమ సమావేశాన్ని మంత్రి నిన్న నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని, తాజా ఆహారం మాత్రమే అందించాలని సూచించారు.

---------------------------

జీఎస్టీ తగ్గింపు వల్ల సోలార్ ప్యానెల్స్ పై ధరలు గణనీయంగా తగ్గాయని సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (సీపీడీసీఎల్) వెంకటేశ్వర్లు అన్నారు. సూపర్ జీఎస్టీ...సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఒంగోలులో సీపీడీసీఎల్, రవాణాశాఖ, నెడ్ క్యాప్, జీఎస్టీ శాఖల ఆధ్వర్యంలో పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాలపై తగ్గిన ధరల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ ఈరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ వెంకటేశ్వర్లు పాత్రికేయులతో మాట్లాడుతూ.. జీఎస్టీ ని నాలుగు శ్లాబుల నుంచి రెండు శ్లాబులకు తగ్గించడంతో పీఎం సూర్య ఘర్ పథకం కింద అందించే సోలార్ ప్యానెల్స్, ఇతర ఉపకరణాలపై ధరలు గణనీయంగా తగ్గాయని తెలుపుతూ..

వాయిస్ 31 సెకన్స్

---------------------------

రహదారుల అభివృద్ధి విషయంలో దీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోని వాటికి తొలి ప్రాధాన్యత కల్పించాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తెలిపారు. గోతుల రహిత రహదారుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి స్పష్టం చేశారు.. నేడు విజయవాడలోని ఆ శాఖ కార్యాలయంలో న్యూ డవలప్‌మెంట్ బ్యాంక్ – ఎన్.డి.బి పనులపై మంత్రి నిన్న సమీక్షించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. త్వరలో కాంట్రాక్టర్లకు బకాయిలను చెల్లించి, అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సహకరిస్తామని మంత్రి తెలిపారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్, యానాం దిగువ ట్రోపో ఆవరణంలో తూర్పు, ఈశాన్య గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో... ఆంధ్రప్రదేశ్‌లో ఈరోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది.

=====================